


image: Freepik.com

మానవ గౌరవం !  సామాజక న్యాయం !!  సామాజిక ప్రజాస్వామ్యం !!!



Budget watch

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ (ప్రణాళిక, కేటాయింపు మరియు ఆర్థిక వనరుల వినియోగం) చట్టం-2013ను మరో 10 సం॥ల పొడిగింపులో

# దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కృషి

**స్వాతంత్ర్య భారతదేశంలో పేదరిక నిర్మూలన పేరుతో వేలాది కోట్ల నిధులు వెచ్చించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసినప్పటికీ అవి దళిత గిరిజనుల దరిచేరడం లేదని గుర్తించిన ప్రభుత్వము వారి అభివృద్ధే లక్ష్యంగా షెడ్యూల్డ్ క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్ ఉప ప్రణాళికలను తీసుకురావాలని అప్పటి కేంద్ర ప్రభుత్వం 1974 లో మొదటిసారి ట్రైబల్ సబ్‌ప్లాన్‌ను 1980 లో ఎస్సీ సబ్‌ప్లాన్‌ను తీసుకువచ్చి అమలుచేశారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ కులాలకు కొంతమేర ఉపయోగం జరిగినట్లు కొన్ని గణాంకాలు తెలిపాయి. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికను అమలు చేయమని అన్ని రాష్ట్రాలకు కేంద్రం కొన్ని ప్రతిపాదనలు పంపింది. అయితే ఏ రాష్ట్రం కూడా ఆ ప్రతిపాదనలను సక్రమంగా అమలు చేయలేదు. కాని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దళిత, గిరిజన సంఘాలు, పౌర సంఘాలు, మేధావులు 10 ఏళ్ళు సమైక్యంగా ఉద్యమించి చట్టం సాధించుకోవడంలో సఫలీకృతులయ్యారు. 24 జనవరి 2013 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల సహకారంతో ఈ చట్టాన్ని ఆమోదించి అమలుల్లోకి తీసుకువచ్చింది.**

ఎస్సీ ఎస్టీలలో సమానత్వాన్ని పెంపొందించడంతోపాటు సామాజిక గౌరవం, భద్రత, ఆర్థిక, విద్య మరియు మానవాభివృద్ధిని పెంపొందించటమే ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికా చట్టం ప్రధానం లక్ష్యం. ఆ లక్ష్యాలను నిర్ణీత కాల పరిమితిలో సాధించకపోవడం వలన చట్టానికి ఉన్న కాల పరిమితిని తొలగించి కొనసాగించాల్సిన అవసరాన్ని గుర్తించిన దళిత, గిరిజన బడ్జెట్‌వాచ్ దీనికోసం రాష్ట్ర స్థాయిలో దళిత, గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న వారితో చర్చించేందుకు భవిష్యత్ కార్యక్రమాలను రూపొందించారు. 21.10.2022 న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య సమావేశ మందిరంలో రాష్ట్ర సదస్సును నిర్వహించింది. ఈ సమావేశానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోని మేధావులు, దళిత నాయకులు, స్వచ్ఛంధ సంస్థలు మొదలైనవారు 205 మంది పాల్గొన్నారు. దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి అల్లడి దేవకుమార్ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు.




ఎస్సీ ఎస్టీ ఉప ప్రణాళిక చట్టం కొనసాగించాలని విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ గుండిమెడ సాంబయ్య, అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్శిటీ, బెంగళూరు

ప్రభుత్వం చట్టంలో చెప్పిన విధంగా దళిత ఆదివాసీల ఆర్థికాభివృద్ధిలో అనుకున్నమేర ఫలితాలు సాధించలేకపోవడం వల్ల ఆ చట్టాన్ని కొనసాగించవలసిన అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ క్రింది కార్యక్రమాలను చేపట్టాలని తీర్మానించారు.

అందుకోసం సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించిన ఈ క్రింది ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని ప్రతిపాదించారు.

- ప్రతి జిల్లాలో ఉప ప్రణాళిక యొక్క అవశ్యకత గురించి ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం.
- మంత్రులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులకు, శాఖాధిపతులకు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, మరియు ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం.
- పార్టీలతో సంబంధం లేకుండా మంత్రులకు, శాసనసభ్యులకు వినతిపత్రం ఇచ్చి అసెంబ్లీలో చర్చించేలా ప్రయత్నం చేయడం.

**ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర కన్వీనర్ పి. చిట్టిబాబు, కె.వి.పి.యన్. రాష్ట్ర కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి, ఆలిండియా దళిత్ రైట్స్ ఫెడరేషన్ ప్రతినిధి మణిసింగ్, సామాజిక కార్యకర్త, సోమ్లానాయక్, మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ, సెక్రటరీ మేతర అజయ్‌బాబు, లక్ష్మి, వైజ్ ఆర్గనైజేషన్, చప్పిడి వెంగళరావు, దళిత సంఘాల ఐక్య వేదిక, గురజాల రాజేశ్వరరావు, జిల్లా ఛైర్మన్ దళిత గిరిజన బడ్జెట్‌వాచ్, యోహాను, దళిత బహుజన హక్కుల పోరాట సమితి, గోదా జాన్‌పాల్, జాతీయ మాల మహానాడు, దాసరి థామస్, చైతన్య ఉమెన్ వెల్ఫేర్& డెవలప్‌మెంట్ అసోసియేషన్, డా॥ ఉమామహేశ్వరరావు రీసెర్చ్ కోఆర్డినేటర్, డిబిఆర్‌సి తదితరులు పాల్గొన్నారు.** ✸

## ప్రతిపాదనలు

### ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని బలపరచేందుకు తీసుకొనవలసిన చర్యలు

- ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ (ప్రణాళిక, కేటాయింపు మరియు ఆర్థిక వనరుల వినియోగం) చట్టం-2013 నకు విధించిన 10 సంవత్సరాల కల పరిమితి 2023కు ముగియనున్నది. కావున ఈ కాల పరిమితిని తొలగించి చట్టాన్ని కొనసాగించాలి.
- ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం పేరును ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి చట్టంగా మార్చాలి.
- ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఖర్చు కాకుండా మిగిలిపోయిన నిధులను మరుసటి సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్‌కు అదనంగా కలిపి ఖర్చు చేయాలి.
- 2014-15 ఆర్థిక సంవత్సరం నుండి 2021-22 వరకు (గత 8 సంవత్సరాలలో) సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై సామాజిక తనిఖీని నిర్వహించాలి. అదేవిధంగా 8 సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీలలో వచ్చిన అభివృద్ధిపై అధ్యయనం చేయాలి.
- చట్టంలోని సెక్షన్ 22(1) ప్రకారం సబ్‌ప్లాన్ ప్రకారం సబ్‌ప్లాన్ బడ్జెట్ పర్యవేక్షణకు జిల్లాస్థాయి పర్యవేక్షణ కమిటీలు సక్రమముగా తమ విధులు, బాధ్యతలు నిర్వహించే విధంగా పర్యవేక్షించాలి. ఈ కమిటీకి జిల్లాలోని ఎం.ఎల్.ఎ., యం.పి., యం.యల్.సి.లలో ఒకరిని ఛైర్‌పర్సన్‌గా నియమించి, స్థానిక పౌర సంఘాలు, NGO లను భాగస్వాములుగా చేయాలి.
- సబ్‌ప్లాన్ అమలు కొరకు ప్రత్యేక యంత్రాంగాన్ని నియమించాలి.
- సబ్‌ప్లాన్ ద్వారా అమలుచేస్తున్న పథకాల రూపకల్పనలో ఆయా వర్గాల ప్రజలను భాగస్వాములను చేయాలి.
- సబ్‌ప్లాన్ ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలు గూర్చి ఆయా శాఖలు ఎస్సీ, ఎస్టీ ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలి.
- సబ్‌ప్లాన్ నిధుల్లో కనీసం 50 శాతం నిధులతో ప్రత్యేకమైన పథకాలకు కేటాయించి ఖర్చుపెట్టాలి.



## జిల్లా సమావేశములు

జిల్లా స్థాయి సమావేశములు దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ఆధ్వర్యంలో ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్ మరియు ఏలూరు జిల్లాలలో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలు జూన్ 2022 నుండి డిసెంబర్ 2022 వరకు నిరంతరాయంగా సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఆ జిల్లాల్లోని వివిధ దళిత, గిరిజనుల సంఘాల సంస్థల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు, దళిత నాయకలు పాల్గొని ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికను ప్రభుత్వం కాలపరిమితి లేకుండా కొనసాగేలా స్థానిక ప్రభుత్వ యంత్రాంగానికి వినతిపత్రాలు ఇచ్చేలా తీర్మానించుకొని అందుకు తగువిధంగా కృషి చేశారు.




జిల్లా సమావేశంలో ప్రసంగిస్తున్న బడ్జెట్‌వాచ్ జిల్లా అధ్యక్షులు చంద్రనాయక్




సమావేశంలో ప్రసంగిస్తున్న బడ్జెట్‌వాచ్ జిల్లా సభ్యులు మేడే వెంకటరమణ




ప్రకాశం జిల్లా బడ్జెట్‌వాచ్ సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర కోఆర్డినేటర్ డా॥ బి. రమణమూర్తి




బాపట్ల జిల్లా బడ్జెట్‌వాచ్ సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్





ఎన్టీఆర్ జిల్లా బడ్జెట్‌వాచ్ సమావేశంలో ప్రసంగిస్తున్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంధ్ర మాల్యాద్రి




ఏలూరు జిల్లా బడ్జెట్‌వాచ్ సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా అధ్యక్షులు మణిసింగ్

## దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ ప్రతినిధులు చట్టాన్ని కొనసాగించాల్సిన ఆవశ్యకతపై నలుగురు రాష్ట్ర మంత్రులను, ఇద్దరు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను, ఇద్దరు శాఖాధిపతులను, ఇద్దరు ప్రభుత్వ సలహాదారులను, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ల ఛైర్ పర్సన్‌లను కలవడం జరిగింది. వీటిల్లో కొన్ని ఫొటోలు

1. 8-11-2022 న సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు మేరుగ నాగార్జున 2. 17-11-2022 న ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి 3. 16-12-2022 న గిరిజన సంక్షేమ శాఖామాత్యులు పీడిక రాజన్నదొర 4. 08-11-2022 న ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ కుంభా రవిబాబు















## రాష్ట్ర వ్యాప్తంగా ఇరవై మంది శాసన సభ్యులు / శాసన మండలి సభ్యులను దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సభ్యులు కలసి చట్టం యొక్క ఆవశ్యకతను వివరించారు. వీటిల్లో కొన్ని ఫొటోలు



10-12-2022 న
మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ కు వినతిపత్రం ఇచ్చి బడ్జెట్ ప్రతిపాదనలు గురించి వివరిస్తున్న బడ్జెట్‌వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్, కోఆర్డినేటర్లు ఎమ్. హేమలత, డా॥ బి. రమణమూర్తి

11-11-2022 న
మాజీ మంత్రివర్యులు ఏలూరు శాసనసభ్యులు ఆళ్ళ నాని (వెంకటేశ్వరరావు)కు వినతిపత్రం ఇస్తున్న బడ్జెట్‌వాచ్ జిల్లా కన్వీనర్ ఎస్. జ్యోతి, సభ్యులు జి. ఝూన్సీ, మేతర అజయ్‌బాబు, ఎన్. సుధీర్‌బాబు (డిప్యూటి మేయర్), పి. సురేష్, బి. సురేష్





4-11-2022 న
సంతనూతలపాడు శాసనసభ్యులు టి.జె.ఆర్ సుధాకర్ బాబుకు వినతిపత్రం ఇస్తున్న జిల్లా బడ్జెట్‌వాచ్ కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు, బడ్జెట్‌వాచ్ సభ్యులు తాళ్ళూరి కోటేశ్వరరావు, నూకతోటి కోటేశ్వరరావు, వాసుమల్లి నాగార్జున,జి. నాగమణి, ఎమ్. ఆదినారాయణ, జి.వెంకట్రావు తదితరులు



14-11-2022 న
మాజీ హోం మంత్రివర్యులు, ప్రత్తిపాడు శాసనసభ్యులు మేకతోటి సుచరితకు వినతిపత్రం ఇస్తున్న బడ్జెట్‌వాచ్ జిల్లా ప్రతినిధులు బి. రమేష్, ఎమ్. హేమలత, డా॥ బి. రమణమూర్తి, జె. మంజుల, వి. రవితేజ



09-11-2022 న
విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు కు వినతిపత్రం ఇస్తున్న బడ్జెట్‌వాచ్ జిల్లా కన్వీనర్ జె. రమాదేవి, బడ్జెట్‌వాచ్ సభ్యులు ఎన్. ఏసు, బాలస్వామి, వైసిఎన్. మూర్తి, దేవలక్ష్మి తదితరులు



## రాష్ట్ర వ్యాప్తంగా 7 మంది జిల్లా కలెక్టర్లను దళిత గిరిజన బడ్జెట్‌వాచ్ సభ్యులు కలసి చట్టం యొక్క ఆవశ్యకతను వివరించారు. వీటిల్లో కొన్ని ఫొటోలు



21-11-2022 న
ఎన్టీఆర్ జిల్లా కలెక్టం ఢిల్లీరావు, ఐ.ఎ.ఎస్., కు వినతిపత్రం ఇస్తున్న బడ్జెట్‌వాచ్ జిల్లా కన్వీనర్ జె. రమాదేవి, సభ్యుడు వైసిఎన్. మూర్తి



18-11-2022 న
గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఐ.ఎ.ఎస్., కు వినతిపత్రం ఇస్తున్న బడ్జెట్‌వాచ్ జిల్లా కన్వీనర్ చిన్నప్ప, అధ్యక్షుడు చంద్రనాయక్



14-11-2022 న
అనకాపల్లి జిల్లా కలెక్టర్ పి. రవి శుభాష్, ఐ.ఎ.ఎస్., కు జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి గారికి వినతిపత్రం ఇస్తున్న జిల్లా బడ్జెట్‌వాచ్ సభ్యులు కొల్లి సత్యారావు, కొరిబిల్లి జగదీష్



08-11-2022 న
పల్నాడు జిల్లా కలెక్టర్ టి. శివశంకర్, ఐ.ఎ.ఎస్., కు వినతిపత్రం ఇస్తున్న కాల్వ రవి, జిల్లా బడ్జెట్‌వాచ్ జిల్లా కన్వీనర్ ఎమ్. చిన్నప్ప, సభ్యులు వెంకటరమణ, కోటిరత్నం తదితరులు

Budget watch

సబ్‌ప్లాన్ చట్టాన్ని మరో 10 సంవత్సరాల పాటు కొనసాగించేలా కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, అభినందనలు. సాధించుకున్న చట్టాన్ని పటిష్టంగా అమలు చేయించుకునేందుకు చట్టం యొక్క ఫలాలను మన ప్రజలకు చేరువ చేసేందుకు మరింతగా శ్రమించవలసిన ఆవశ్యకతను మనం గుర్తించి దృఢంగా, సమైక్యంగా ముందుకు సాగాలని కోరుకుంటూ...

జై భీమ్‌లతో...

**అల్లడి దేవకుమార్,** రాష్ట్ర కన్వీనర్

సెల్: 72 860 455 55

**దళిత గిరిజన బడ్జెట్‌వాచ్, ఆంధ్రప్రదేశ్**